www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 7 అక్టోబర్ 2023
5
తిరుపతి





జగనన్నకు చెబుదాంలో వినతిపత్రాలు స్వీకరిస్తూ...

దోమొచ్చే... జ్వరమొచ్చే..!



- విస్తరిస్తున్న సీజనల్ వ్యాధులు
- ఇప్పటివరకు 119 డెంగ్యూ కేసులు
- గంగవరంలో విషజ్వరంతో మహిళ మృతి
- అప్రమత్తతోనే నియంత్రణ



తిరుపతి డిఎంహెచ్ఒ కార్యాలయ ఆవరణలోనే దోమలకు నిలయంగా అపరిశుభ్ర వాతావరణం

ప్రజాశక్తి - తిరుపతి

వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో సీజనల్ వ్యాధుల బెడద అధికమయ్యింది. అన్ని ప్రాంతాల్లో వ్యాధులు విజంభించడంతో రోగాల బారిన పడుతున్న బాధితుల సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం వైరల్ జ్వరం, దగ్గు, జలుబు, ఒంటినొప్పుల బెడదతో ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు. ఈ క్రమంలో చికిత్స కోసం వస్తున్న రోగుల తాకిడి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోజురోజకీ పెరుగుతోంది. అయితే ఇప్పటివరకు 119 డెంగీ , 3 మలేరియా ,2 చికున్‌గున్యా కేసులు మాత్రమే నమోదైనట్లు జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. జ్వరాలు పూర్తి స్థాయిలో నియంత్రణలోనే వున్నాయని, అప్రమత్తతో రోగులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అయితే తాజాగా గంగవరం లో విషజ్వరంతో ఒకరు మతి చెందడం గమనార్హం.

తిరుపతి నగరంలోని ప్రధాన ఆసుపత్రుల్లో రోగుల తాకిడి పెరుగుతోంది. రెడ్డిరెడ్డి కాలనీలో లోని ఓ ప్రముఖ జనరల్ ఫిజిషియన్ వద్దే రోజుకి 75 నుంచి 90 మధ్య వైరల్ ఫీవర్ తో వస్తుండటం గమనార్హం. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పు కారణంగానే ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే వారిలో ఎక్కువగా వైరల్ ఫివర్ లక్షణాలతో ఉన్న వారే అధికంగా వుండటం గమనార్హం.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివే..!

- దోమలు కుట్టకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.
- వేపనూనె, యూకలిప్టస్ ఆయిల్ మొదలైన ప్రకతిసిద్ధమైన పిచికారీలను వినియోగించాలి.
- సాధ్యమైనంత వరకు దోమతెరలను వినియోగించడం ఉత్తమం. ఇలా చేస్తే డెంగీ, మలేరియా వంటి జ్వరాల బారిన పడకుండా ఉండవచ్చు.
- వర్షానికి తడవకుండా చూసుకోవాలి.
- వెచ్చని దుస్తులు ధరించాలి.చల్లటి పదార్థాలు, పానీయాలు తీసుకోకూడదు.
- బయటి ఆహారానికి దూరంగా ఉండాలి. వీటివల్ల ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం ఉంటుంది.
- కాచి చల్లార్చిన శుద్ధమైన నీటినే తాగాలి.
- తాజాగా వండిన ఆహారాన్ని తీసుకోవాలి. మాటిమాటికి ఆహార పదార్థాలను వేడి చేయకూడదు.
- రోజూ కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలి.
- చిన్నపాటి ఆరోగ్య సమస్య వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.
- సూర్యరశ్మిలో రోజూ కొంత సమయం గడపాలి. దీనివల్ల ప్రకతిసిద్ధంగా డి-విటమిన్ లభిస్తుంది.అవసరమైతే ఐరన్, జింక్ కోసం మల్టీవిటమిన్ మాత్రలు తీసుకోవాలి. దీనివల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.వ్యాయామం, యోగా, ప్రాణాయామం నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి.

'నిషేధిత' జాబితా నుండి విముక్తి కల్పించండి

'జగనన్నకు చెబుదాం' లో 27 ఫిర్యాదులు

ప్రజాశక్తి - రామచంద్రాపురం

'గాలేరు - నగిరి' కాలువ నిర్మాణానికి ప్రభుత్వానికి కొంత భూమి ఇస్తే మిగిలిన మా పట్టా భూములను రెవెన్యూ అధికారులు నిషేధిత జాబితాలో (22ఎ) పెట్టారని, ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి' అని జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీకి ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం రామచంద్రాపురం మండల కేంద్రంలో జరిగింది. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు నివేదిక పంపాలని తహశీల్దార్ వెంకటేశ్వర్లును ఆదేశించారు. అలానే ప్రభుత్వ భూములు, స్మశానాలు, వాగులు, కుంటలు కబ్జాలకు గురవుతున్నాయని పలు గ్రామాల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. గ్రామకంఠంలో పేదలు నిర్మించుకున్న పక్కా గృహాలకు ప్రభుత్వం వన్‌టైం సెటిల్మెంట్ 'ఒటిఎస్' ద్వారా డబ్బులు పదివేలు కట్టించుకుని రిజిస్ట్రేషన్లు చేయించారని, కానీ ఆ ఒటిఎస్ రిజిస్ట్రేషన్ పత్రానికి రుణాలు ఇవ్వడం లేదని గణేశ్వపురం ఎఎడబ్ల్యుకు చెందిన కుమారి ఫిర్యాదు చేశారు. అయితే అధికారుల నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. కమ్మకండ్రిగ గ్రామానికి ఆనుకుని కోళ్లఫారాలు ఎక్కువగా ఉండటం వల్ల గ్రామంలో ఈగల బెడద భరించలేకపోతున్నామని గ్రామస్తులు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. పశు సంవర్ధక శాఖ, పంచాయతీరాజ్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నడవలూరు గ్రామంలో సచివాలయ భవన నిర్మాణానికి మొదటి అంతస్తు పూర్తి చేసినప్పటికీ ఇంజినీరింగ్ అధికారులు బిల్లులు మంజూరు చేయలేదని సర్పంచి గణపతిరెడ్డి ఫిర్యాదు చేశారు. బిల్లులు మంజూరు చేయాలని ఇంజినీరింగ్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజామస్తాన్‌ను ఆదేశించారు. మొత్తం 27 ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 16, రోడ్లు భవనాల శాఖకు 3, పౌరసరఫరాల శాఖకు రెండు, గ్రామీణ అభివృద్ధి శాఖకు రెండు, పంచాయతీరాజ్ శాఖకు ఒకటి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు మూడు ఫిర్యాదులు అందాయని ఎంపిడిఒ శ్రీనివాసులు తెలిపారు. జేసీ డికె బాలాజీ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులు విచారించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పథక సంచాలకురాలు ఏడి జ్యోతి, సుశీల దేవి, రాధమ్మ. డిపిఒ ఆదెంరాజశేఖర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి చంగల్ రెడ్డి, డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసులు, తహశీల్దార్ జీసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తిరుమలలో హోటల్ ధరలను నియంత్రించండి

ప్రజాశక్తి - తిరుమల

'డయల్ యువర్ ఈవో'లో భక్తుల ఫిర్యాదు

తిరుమల కొండపై హోటళ్లలో అధిక ధరలను నియంత్రించాలని, అలిపిరి తనిఖీ కేంద్రంలో లోపాలున్నాయని, కొంతమంది తిరుమలలో ధూమపానం చేస్తూ కనబడ్డారని, టిటిడి ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేపడతారని 'డయల్ యువర్ ఈవో'లో ప్రశ్నల పరంపర భక్తుల నుంచి కొనసాగింది. శుక్రవారం ఉదయం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో 26 ఫిర్యాదులు ఈవోతో నేరుగా తమ సూచనలు, సమస్యలు విన్నవించుకున్నారు. అనంతరం ఈవో ఎవి ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుమల ఆలయ పవిత్రతను, విశిష్టతను కాపాడటం ప్రతి ఒక్కరి బాద్యతని అన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ టిటిడికి సహకరించాలన్నారు. 2050 వరకూ శ్రీవారి ఆర్జిత సేవల అడ్వాన్స్ బుకింగ్ పూర్తయ్యాయని, శ్రీవారి అనుగ్రహంతో లక్కీడిప్‌లో పొందవచ్చని తెలిపారు. వేలంలో అధిక ధరలకు కోట్ చేసి హోటళ్లు పొందుతున్నారని, ఎక్కువ ధరలకు ఆహారం విక్రయిస్తున్నారని, వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అన్నమయ్య భవన్, నారాయణగిరి ఏపీ టూరిజంకు తక్కువ అద్దెతో కేటాయించాం. ఇక్కడ తక్కువ ధరలకు ఆహార పదార్థాలు భక్తులకు అందిస్తారు. వీటిని పరిశీలించి ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి ఏర్పాట్లు చేస్తాం. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు వీరబ్రహ్మం, సదాభార్గవి పాల్గొన్నారు.



టీటీడీలో విపత్తుల నిర్వహణపై ఈవో సమీక్ష

టీటీడీలో విపత్తుల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై ఈవో ఎవి.ధర్మారెడ్డి శుక్రవారం తిరుమల అన్నమయ్య భవనంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.నాగరాజు, యూనిసెఫ్ కన్సల్టెంట్ అమల్ కష్ణ రూపొందించిన డాక్యుమెంటును పరిశీలించారు. అనంతరం వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డాక్యుమెంట్ లోని అంశాలను తెలియజేశారు. అనంతరం ఈవో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవాల నేపథ్యంలో భారీగా వచ్చే యాత్రికుల సంఖ్యను దష్టిలో ఉంచుకొని క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ మేనేజ్మెంట్, అగ్ని ప్రమాదాలు, వరదలు ఇతర విపత్తులను ఎదుర్కొనేందుకు ఎప్పటికప్పుడు సంబంధిత నిపుణుల సహకారం తీసుకోవాలన్నారు. జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సీఈ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి పాల్గొన్నారు.

రోడ్డు కోసం రోడ్డెక్కిన యువత

ప్రజాశక్తి - నాగలాపురం

'జగనన్న వస్తాడు మా బతుకులు మారిపోతాయి' అంటూ ఓట్లేసిన ప్రజల కలలు కల్లలుగానే మిగిలిపోయాయన్నది వారి ఆవేదన. ఇందుకు నిదర్శనం నాగలాపురం మండలం లోని రోడ్లే. నాగలాపురం మండలం నుంచి వరదయ్యపాలెం మండలం చిన్నపాండూరు వరకు, సత్యవేడు మండలం పివిపురం వరకు రోడ్డు మరమ్మత్తుకుగాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే డబుల్ రోడ్డు శాంక్షన్ చేస్తూ శిలా పథకాలు నాటి పూజ చేశారు తప్ప కనీసం నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఏర్పడ్డ గుంతలకు గంపమట్టిని కూడా నింప లేదంటూ మండలంలోని బీర కుప్పం యువత, విద్యార్థులు, గ్రామస్తులు శుక్రవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. 20 కిలోమీటర్ల మేర రోడ్డంతా గుంతలు పడి దుస్థితికి చేరడంతో సుమారు వేలాదిమంది నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆ రోడ్లపైనే ప్రయాణించాలి తప్ప తమకు వేరే దిక్కు లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన అలాంటి ఉచిత పథకాల తమకు వద్దంటూ కనీసం తాము కళాశాలకు వెళ్లి వచ్చే రోడ్లను బాగు చేస్తే చాలు అని కనీసం ఈ రోడ్డు పరిస్థితి ఇలా ఉన్నా గాని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గాని అధికారులు గానీ ఎప్పుడో ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చారు తప్ప ప్రజలు పడుతున్న ఇబ్బందిని పట్టించుకోవడంలేదని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతకీ ధర్నా విరమించుకోవడంతో నాగలాపురం ఎస్ ఐ ఓబయ్య సంఘటనా స్థలానికి చేరుకొని స్థానిక ప్రజలతో చర్చించి సంబంధిత అధికారులతో మాట్లాడి మూడు నెలల్లో రోడ్డు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.



రోడ్డు కావాలంటూ యువకులు, విద్యార్థుల నిరసన

25న శెట్టిపల్లి భూముల ప్రొసీడింగ్స్ ఇస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శెట్టిపల్లి భూముల పరిష్కారంలో భాగంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి కలెక్టర్‌కె.వెంకటరమణతో శుక్రవారం సమావేశమయ్యారు. శెట్టిపల్లి భూ యజమానులకు వెంటనే ప్రొసీడింగ్స్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఈనెల 25న ప్రొసీడింగ్స్ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందారపు మురళి, వందవాసి నాగరాజు, రామకృష్ణ, బాలమురళీ కృష్ణ, శేఖర్‌రెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రాయల్, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, ఎంఆర్ఒ వెంకటరమణ పాల్గొన్నారు.



కలెక్టర్‌తో చర్చిస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

చక్రాల ఉషాను అభినందించిన లోకేష్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



రాజమండ్రిలో సెంట్రల్ జైలు వద్ద చంద్రబాబు నాయుడుతో నారా లోకేష్ మూలాఖత్ సందర్భంగా టీడీపీ మహిళా విభాగం తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షురాలు చక్రాల ఉష శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ తెలుగు మహిళల పోరాటాన్ని లోకేష్ అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాగే పోరాటాలు చేయాలని చక్రాల ఉషకు లోకేష్ సూచించారు. చక్రాల ఉష చేస్తున్న పోరాటాలను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు వస్తారనీ, అంత వరకు టీడీపీ శ్రేణులు సహనం పాటించాలని ఈ సందర్భంగా లోకేష్ సూచించారు.

ముక్కంటి సేవలో కాణిపాకం చైర్మన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయనికి కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మోహన్ రెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా విచ్చేశారు. వీరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ అధికారులు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం గురు దక్షిణామూర్తి వద్ద శేషవస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు.

పక్కా ప్లాన్‌తోనే జంటహత్యలా..?

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

భార్యను, ఆమె సోదరుని అతి దారుణంగా హత్య చేసిన సంఘటన శుక్రవారం తిరుపతిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు ... మహారాష్ట్ర నాంథేడులో యువరాజు, మనీషా దంపతులు కూలిపనులు, హోటల్లో పనులు చేసుకుంటూ జీవనం గడిపేవారు. మనీషా, యువరాజులకు 12 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి పక్షమ్ (6), ప్రజ్ఞన్ (4) పిల్లలున్నారు. అయితే యువరాజు దురలవాట్లతో అప్పులు చేసి స్థలాన్ని 40 లక్షలకు అమ్మేసి, సగం డబ్బులు అప్పులు కట్టేశాడు. మిగిలిన డబ్బు తీసుకుని తిరుపతికి వారం క్రితం వచ్చాడు. తాజాగా మూడు రోజుల క్రితం భార్య మనీషాను, బామ్మర్ది హర్షవర్ధన్‌కు ఫోన్ చేసి పిల్లల్ని తీసుకుని తిరుపతికి వచ్చేస్తే ఇక్కడే బతకొచ్చని చెప్పాడు. తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుందామని తిరుపతిలోని కపిలతీర్థం సమీపంలో హోటల్లో అద్దెకు గది తీసుకున్నారు. ముగ్గురు కలిసి గదిలో ఉన్నారు. అయితే తెల్లవారి మనిషా, ఆమె సోదరుడు హర్షవర్ధన్‌లు రక్తపు మడుగులు పడి ఉన్నారు. హోటల్ సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం అందించారు. భర్త యువరాజే వారిద్దరిని హత్యచేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. భార్యపై అనుమానంతో హోటల్ గదిలో గొడవపడి పక్కా ప్లాన్‌తోనే ఈ హత్య చేశాడని సమాచారం.

శ్రీకష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

విజయనగర సామ్రాజ్య పరిధిలో భవిష్యత్ తరాల కోసం ఎంతో ముందు చూపుతో చెరువులను తవ్వించి, సనాతర భారత సాంప్రదాయాలను గుర్తుకు తెచ్చేలా ఆలయాలను నిర్మించిన గొప్ప రాజు శ్రీకష్ణదేవరాయలు అని ఆయన జయంతిని టీటీడీ అధికారికంగా నిర్వహించాలని రాయల్స్ పీపుల్స్ ఫ్రెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమలశెట్టి రెడ్డిశేఖర్ రాయల్ డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్యానికి శ్రీకష్ణదేవరాయలు తన పాలన దక్షిణతో ఎంతో ముందు చూపుతో భావితరాల కోసం పనిచేశారని, ఆయన పాలనకు స్మారకంగా రాయలచెరువులో గాని, పేరూరు చెరువులో గాని స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేయాలన్నారు. తమిళనాడులో తిరుమల నాయకుడు జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారని, అదేవిధంగా కర్ణాటకలో కెంపెగౌడ జయంతిని ఆ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. తిరుమలకు శ్రీకష్ణదేవరాయలు ఏడుసార్లు స్వామి దర్శనం కోసం వెళ్లారని ఆ క్రమంలో వజ్రవైఢూర్యాలు, కిరీటాలు ఎన్నో బంగారు నగలను స్వామివారికి సమర్పించారన్నారు. గతంలో టీటీడీ బోర్డు సమావేశంలో శ్రీకష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించడానికి బోర్డు నిర్ణయం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హరినాథ్, జీవా, లక్ష్మణరావు, వేణుగోపాల్, గిరి రాయల్, రఘు రాయల్, గుట్టా నాగరాజురాయల్, మునిప్రసాద్, మురళి పాల్గొన్నారు.

నేటి నుండి పిజి సెట్ సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి - క్యాంపస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి 2023 సంవత్సరానికి గాను వివిధ విశ్వవిద్యాలయాల్లో పిజి కోర్సు చేరడానికి నిర్వహించిన ఏపి పిజిసెట్-2023లో ర్యాంకు పొంది, ఎస్వీయూలో పిజి సీట్ పొందిన విద్యార్థులకు 7-10 తేదీల్లో వారి ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలన చేసి , ఫీజు చెల్లింపు చేయించుకుంటామని ఎస్వీయూలో డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ సంచాలకులు ఆచార్య మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్వీయూలో పిజి కోర్స్ లో సీటు పొందిన విద్యార్థులందరూ , విశ్వవిద్యాలయంలోని స్టేట్ బ్యాంకు మిద్దెపైన గల డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్లతో రిపోర్టు చేయాలని వారు తెలిపారు. ఈ నాలుగు రోజులలో ఏ రోజైనా రిపోర్టు చేయవచ్చని వారన్నారు. ఈ వెరిఫికేషన్ 10వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని తెలిపారు.



కమిటీ సభ్యులను అభినందిసుస్తున్న నేదురుమల్లి

సమన్వయంతో పోలేరమ్మ జాతర సక్సెస్ : నేదురుమల్లి

ప్రజాశక్తి - వెంకటగిరి

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పండుగ హోదాలో ఈ ఏడాది వెంకటగిరిలో శ్రీ పోలేరమ్మతల్లి జాతరను విజయవంతంగా అందరి సమన్వయంతంగా నిర్వహించామని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి వెల్లడించారు. నేదురుమల్లి నివాసంలో శ్రీశ్రీశ్రీ పోలేరమ్మతల్లి జాతర శాంతికమిటీ మెంబర్లతో సమీక్షించారు. అనంతరం అమ్మవారి కండువాతో సత్కరించి పోలేరమ్మ తల్లి చిత్రపటం ప్రసాదాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చంగయ్య, రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సివి రమణయ్య, కమిటీ సభ్యులు ఢిల్లీ బాబు, కోటేశ్వరరావు, పాపారావు, జై ప్రకాష్ జెట్టి పాల్గొన్నారు.

డిపిఆర్‌ఒగా ఈశ్వరమ్మ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



తిరుపతి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో సహాయ పౌర సంబంధాల అధికారిగా పని చేస్తున్న ఈశ్వరమ్మకు డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ తిరుపతి కార్యాలయంలో ఖాళీగా ఉన్న స్థానం నందు కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా ఈశ్వరమ్మ బాధ్యతలు చేపట్టారు.

శ్రీవారి సేవలో బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్

ప్రజాశక్తి -తిరుమల


తిరుమల శ్రీవారిని బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు.అనంతరం రంగనాయక మండపంలో ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయం వెలుపల ఆయనతో ఫోటోలు దిగడానికి భక్తులు పోటీపడ్డారు.

చిత్తూరులో అక్కినేని సందడి

కల్యాణ్ జ్యువెలర్స్ బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ప్రముఖ ఆభరణాల బ్రాండ్‌లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్, చిత్తూరులోని ఎంఎస్ఆర్ సర్కిల్, పలమనేరు రోడ్ వద్ద తమ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. కళ్యాణ్ జువెల్లర్స్ బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున ఈ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించటానికి ప్రత్యేకంగా రావటం తో అభిమానులు పెద్ద సంఖ్యలో విచ్చేసారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంపెనీ యొక్క తొమ్మిదో షోరూమ్. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ "చిత్తూరులో జరుగుతున్న వేడుకల్లో భాగమైనందుకు ఆనందంగా ఉంది. కళ్యాణ్ జ్యువెలర్స్ నా హదయంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. భారతదేశ ఆభరణాల పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన బ్రాండ్‌తో సుదీర్ఘకాల అనుబంధాన్ని కలిగి ఉండటం నాకు చాలా ఆనందంగా ఉంది. 'ట్రస్ట్ ఈజ్ ఎవ్రీథింగ్' అనే సూత్రం పట్ల వారు చూపుతున్న అచంచలమైన అంకితభావం నిజంగా పరిశ్రమలో వారిని విభిన్నంగా నిలుపుతుంది. నమ్మకం, పారదర్శకత కస్టమర్ సంతప్తి కి ప్రతీకగా ఈ బ్రాండ్ నిలుస్తుంది.. దాని ప్రయాణంలో భాగం కావడం విశేషం. ఈ ప్రాంతంలోని అభిమానులు బ్రాండ్ కళ్యాణ్ జ్యువెలర్స్ పట్ల తమ ప్రేమను చూపుతారని, మద్దతును అందిస్తారని నేను విశ్వసిస్తున్నాను" అని అన్నారు.



కల్యాణ్ జ్యువెలర్స్ ప్రారంభిస్తున్న నాగార్జున

కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, "ఒక కంపెనీగా, మేము భారీ మైలురాళ్లను సాధించాం.. కస్టమర్ షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి సమగ్ర పర్యావరణ వ్యవస్థను రూపొందించే దిశగా పెద్ద పురోగతిని సాధించాం. మేము మా వద్ధి ప్రయాణం యొక్క ఈ తదుపరి దశను ప్రారంభించినప్పుడు, మా కొత్త షోరూమ్‌ను చిత్తూరు లో ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ ప్రారంభంతో, మేము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మా కార్యకలాపాలను నిలకడగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని అన్నారు కల్యాణ్ జ్యువెలర్స్ షోరూం ప్రారంభోత్సవం పురస్కరించుకుని కనీసం లక్ష రూపాయల విలువైన ఆభరణాలు కొన్న వారికి సగం కొనుగోలు విలువపై జీరో శాతం మేకింగ్ ఛార్జీలు అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఆఫర్ పరిమిత కాలానికే పరిమితమవుతుందని తెలిపారు.

జనరిక్ మెడికల్ షాపు ప్రారంభం



జనరిక్‌మందుల షాపును ప్రారంభిస్తున్న మాజీ ఎంపిపి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి -కోట : కోట పట్టణంలోని గోపాల్ రెడ్డి విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాపును వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. షాపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిఇగా విచ్చేసిన వినోద్ కుమార్ రెడ్డిని షాపు యజమాని జోషి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. షాపులోని మందులను, వసతులను వినోద్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ధరలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోట మండల ప్రజలకు, ముఖ్యంగా పేద మధ్య తరగతి వర్గాల ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన మందులు అందించేలా మందుల దుకాణం ఏర్పాటు చేయడం స్వాగతిం చాలన్నారు. కోట పట్టణం నడిబొడ్డున అందరికీ అందుబాటులో సామాన్య ధరలలో లభ్యమవుతున్నందున సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట వార్డు మెంబరు పేర్నేటి కిరణ్ కుమార్, రాయపు పోలయ్య, పాల ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు.

రెవెన్యూ కేసుల పరిష్కారానికి కృషి చేయండి: సీనియర్ సివిల్ జడ్జి



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రెవెన్యూ సంబంధించిన పెండింగ్ కేసులు పరిష్కారానికి న్యాయవాదులు రెవెన్యూ శాఖ అధికారులు కృషి చేయాలని లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర కోరారు. స్థానిక కోర్టు ఆవరణలో ఈ నెల 21వ తేదీ రెవెన్యూ కేసులు పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహిస్తామని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు రాఘవేంద్ర తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ లో రెవెన్యూకు సంబంధించిన పెండింగ్ కేసులు పరిష్కా రానికి న్యాయవాదులు, రెవెన్యూ శాఖ అధికారులు కృషి చేయాలని లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విదేశీ ఉన్నత విద్య పై అవగాహన

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఆది శంకరా కళాశాలలో విదేశీ ఉన్నత విద్య పై విద్యార్థులు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎంఎఫ్ఎస్ ఏజిఎం మాళవిక నూకరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశీ ఉన్నత విద్య లో ఉన్న అవకాశాలు, ఉన్నత విద్యలో ప్రవేశానికి కావలసిన అర్హత, పరీక్షలు గురించి, ఉత్తీర్ణత లో సాధించిన పర్సంటేజ్ ఆధారంగా లభించే స్కాలర్ షిప్స్, ఆయా దేశాలలో ఉన్న యూనివర్సిటీలలో బోధన రుసుం, ఉపకార వేతనాలు గురించి కూలంకుషంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మోహన్ మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత అభ్యసించిన వారికి బహుళజాతి కంపెనీలలో అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి డీన్ అకాడమిక్ డాక్టర్ ఎం రాజయ్య , ప్రొఫెసర్ ధనంజయ, ఏవో రామయ్య , ప్లేస్‌మెంట్ అధికారి శివాజీ , వివిధ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని విజయవాడలో శాసన సభ విప్, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి , పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా మేరిగ మురళిధర్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి తన పై నమ్మకంతో శాసనసభ విప్ గా ఎంపిక చేయడం అభినంద నీయ మన్నారు. జీవితాంతం జగన్మోహన్ రెడ్డికి, వైసీపీకి రుణపడి ఉంటానన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తా మన్నారు. ఈయన వెంట వైసీపీ నాయకులు శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి , నాగరాజు ఉన్నారు.



జగనన్న సురక్షపై ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి -ఏర్పేడు : మేర్లపాక గ్రామ సచివాలయంలో జగనన్న సురక్షపై శిక్షణను విజయ వంతంగా నిర్వ హిం చారు. ఈ ప్రోగ్రాంలో మండల లెవెల్ ఆఫీసర్ గాలి రవి జగనన్న సురక్షకు సంబంధించిన ముఖ్య విషయాల గురించి వివరించారు. వాలంటీర్లకు, ఆశ వర్కర్, ఏఎన్ఎంలకు ఈ పథకం ఎలా చేరవేయాలి? వాళ్ల నుంచి ఆరోగ్య పరమైన సంబంధిత డేటాను ప్రతి కుటుంబంలో సేకరించాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వచ్చే నెల నవంబర్ 9వ తేదీన మేర్లపాక ఎంపీపీ స్కూలులో నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జయశ్రీ, వెల్ఫేర్ అసిస్టెంట్, ఆశ వర్కర్ లక్ష్మి, ఏఎన్ఎం సుజాత, సర్వేయర్ వినోద్, గృహసారథులు సివి రమణ, పసల రమణయ్య, ఏర్పేడు ఎంపీటీసీ భరత్ కుమార్, వాలంటీర్లు పెంచల్ రెడ్డి, చిందేపల్లి వాలంటీర్ ముని కుమార్, అనిల్, చంద్రిక, కే కిరణ్, గురుమూర్తి, సీనియర్ నాయకులు బట్టి మస్తాన్, చంద్ర పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి -తొట్టంబేడు: తొట్టంబేడు మండలం, తొట్టంబేడు పంచాయతీ లోని సచివాలయం-1, సచివాలయం -2 పరిధిలోని రామచంద్రపురం , చిలకవారి కండ్రిగ ,ఎల్ఐసి కాలనీ, బంగారమ్మ కాలనీ, బీడీ కాలనీ ప్రాంతాల్లో దోమల నివారణకు సర్పంచ్ సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి అంకయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, తొట్టంబేడు మండలం ఇన్‌ఛార్జి బియ్యపు పవిత్ర రెడ్డి సూచనల మేరకు తొట్టంబేడు మండలం ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ ఆదేశాలతో ముందస్తు చర్యల్లో భాగంగా దోమల నివారణకు శానిటేషన్ పనుల్లో భాగంగా స్పెషల్ డ్రైవ్ శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి అర్చన దేవి, ఎంపీటీసీ కన్నలి మల్లికమ్మ, వైసిపి నాయకులు మా భాష, షబీర్ ఆలీ, మోహన్ కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెంచలయ్య మృతికి నివాళి

ప్రజాశక్తి- తొట్టంబేడు: తొట్టంబేడు మండలం లోని పొయ్య గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన వెంకటరత్నం సుబ్బమ్మల కుమారుడు పెంచలయ్య(23) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల వైసిపి కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు, పెంచలయ్య భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ సహకారాలు అందు తా యన్నారు.

తూనికలు కొలతలలో తేడాలు వస్తే షాపులు సీజ్ :సీఐ

ప్రజాశక్తి -తొట్టంబేడు: రేషన్ షాపుల్లో తూనికలు- కొలతలలో తేడాలు వస్తే ఆ షాపును వెంటనే సీజ్ చేస్తామని విజిలెన్స్ సీఐ మల్లేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ షాపులలో తూనికలకు ఉపయోగించే ఎలక్ట్రికల్ కాటాను పరిశీలించారు. ఆ కాటా లో రేషన్ డీలర్లు చేతివటం చూపించి ఉంటారేమోనని ,టెక్నికల్ సమస్య ఏమన్నా ఉన్నాయా అని ఆయన టెక్నికల్ సిబ్బందిని పిలిపించి మండలంలోని 36 షాపులకు సంబంధించిన ఎలక్ట్రికల్ మిషన్లను పరిశీలించారు.

జనావాసాల మధ్య వైన్‌షాపు తొలగించండి: వైసిపి



ఆందోళన నిర్వహిస్తున్న మహిళలు, ప్రజలు

ప్రజాశక్తి -కోట : నిరంతరం ప్రజలు తిరిగే చోట వైన్ షాపులు పెట్టి ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటోందని రాష్ట్ర వైసిపి సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని దాదరాయగుంట సమీపంలో స్థానిక మహిళలు, బిజెపి నాయకులు కలిసి దాదరాయగుంట సమీపంలో ఉండే వైన్ షాపును తీసుకెళ్లి నివాస స్థలాలకు దూరంగా ఉండే మరొకచోట పెట్టాలని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్సీఆర్ నగర్ లో ఉండే వైన్ షాపు, దాధరాయగుంట సమీపంలో ఉండే వైన్ షాపులను మరొకచోట ఏర్పాటు చేయాలని మంత్రి గురుస్వా మి, ఎమ్మెల్సీ మేరిగ మురళి, ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు, ఎక్సైజ్ మినిస్టర్ నారాయణస్వామి, కలెక్టర్ ఆర్డీవో లకు వినతి పత్రాలు అందించామన్నారు. పంచాయతీ తీర్మానం కూడా చేశామని తెలిపారు. అయితే ఎక్సైజ్ డిపో సిఐ నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరంగా ఉందన్నారు. ఎక్సైజ్ డిపో సిఐ వైన్ షాపును మార్చడంలో నిర్లక్ష్యం వహిస్తే సీఎం దృష్టికైనా తీసుకెళతానని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల రక్షణ ముఖ్యమా, రెవెన్యూ ఆదాయం ముఖ్యమా అని అన్నారు. అయితే ఎన్ సి ఆర్ నగర్ లో ఉండే వైన్ షాపును మారుస్తాం దాదరాయగుంట దగ్గర ఉండే వైన్ షాపును అక్కడే ఉంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయా వైన్ షాపుల వల్ల స్థానిక మహిళలకు ఇబ్బందులు కలగకుండా త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులకు రౌడీలకు సీఐ కౌన్సెలింగ్

ప్రజాశక్తి -రేణిగుంట : సత్ప్రవర్తనతో మెలగాలని అసాంఘిక శక్తులు రౌడీలకు రేణిగుంట సీఐ సుబ్బారెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం రేణిగుంట పోలీస్ స్టేషన్లో రౌడీలు అసాంఘిక శక్తులకు కౌన్సెలింగ్ తెచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకూడదని అసాంఘిక కార్యక్రమాలు రౌడీయిజానికి దూరంగా ఉండాలని సిఐ తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు రౌడీయిజం కార్యక్రమాల పట్ల ప్రజల నుండి ఫిర్యాదులు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గతాన్ని వదిలేసి మంచి మార్గంలో బతకాలంటూ సీఐ సుబ్బారెడ్డి కౌన్సెలింగ్ ఇచ్చారు. చట్ట వ్యతిరేక పనుల్లో దూరితే చూస్తూ సహించబోమని హెచ్చరించారు. పోలీసులు నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని సత్ప్రవర్తనతో మెలగాలని సీఐ సుబ్బారెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు.

శ్రీహరికి డాక్టరేట్



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యా లయంలో ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడుగా పనిచేస్తున్న దేపూరు శ్రీహరికి డాక్టరేట్ డిగ్రీ ఇస్తున్నట్లు సిఇ దామ్లానాయక్ తెలిపారు. ఈయన సివిల్ ఇంజినీరింగ్‌లో ఆచార్య ఐవి రమణారెడ్డి పర్యవేక్షణలో ఇన్ఫ్లూయన్స్ ఆఫ్ కెమికల్ అండ్ బయోలాజికల్ సబ్ స్టాన్సెస్ ఇన్ వాటర్ ఆన్ ప్రాపర్టీస్ ఆఫ్ నాచురల్ అడ్మిక్చర్ సిమెంట్' అనే అంశంపై పరిశోధన పరిశోధన చేశారు. అనేక జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వెల్లడించారు. శ్రీహరికి డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

గంజాయి పట్టివేత



పోలీసుల అదుపులో నిందితులు

ప్రజాశక్తి -గూడూరు: తిరుపతి జిల్లా ఎస్పి పి. పరమేశ్వర్ రెడ్డి మరియు తిరుపతి జిల్లా డి ఎస్ ఇ ఓ (ఏఎస్పి, సెబ్) అధికారి అయిన ఏ . రాజేంద్ర ఆదేశాల మేరకు ఈరోజు అనగా ఉదయం 3 గంటల నుంచి చిల్లకూరు మండల పరిధిలోని బూధనం టోల్ ప్లాజా వద్ద ఎన్ హెచ్ 16 పైన గూడూరు సెబ్ టీమ్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ వాహనాల తనిఖీలో తణుకు డిపో కి చెందిన, తణుకు నుండి తిరుపతికి వెళుతున్న ఎపి 03 5622నెంబరు గల ఏపీఎస్ ఆర్టీసి సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణిస్తున్న గంజాయి కలిగిన తమిళనాడు మధురై కి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుండి 16 కేజీ ల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు మహేష్ తండ్రి చెల్లదురై, వయస్సు 23 ఏళ్లు వుంటుందని మధురైకి చెందిన వ్యక్తి అని తెలిపారు. ముత్తు అమ్మాల్, భర్త సత్యమూర్తి, వయస్సు 38 సంవత్సరాలు వుంటుంది. మధురైకి చెందిన వ్యక్తులు విచారణలో తేలింది. మధురై కి చెందిన మహేష్ కు స్నేహితుడైన శివ అనే వ్యక్తి వీరిద్దరిని గంజాయి తీసుకురమ్మని విజయవాడ ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌కు పంపాడు. శివకు తెలిసిన వ్యక్తి ఈ 16 కేజీల గంజాయిని వీరికి విజయవాడ బస్టాండ్ లో ఇచ్చాడు. గంజాయిని తెచ్చి ఇచ్చినందుకు శివ వీరికి రూ.5వేలు చొప్పున ఇచ్చాడు. శివ ఈ గంజాయిని ఒక్కో కేజీ 20 వేల రూపాయల చొప్పున మొత్తం రూ.3,20,000లకు మధురై చుట్టుపక్కల ప్రాంతాలలో అమ్ముతాడు. ఈ కేసుతో సంబంధం ఉన్న అందరినీ త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలో గూడూరు సెబ్ టీమ్ గంజాయి నేరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించి,46 కేసులు నమోదు చేసి, 96 మందిని అరెస్టు చేశారు. 543 కేజీల గంజాయిని, రెండు కార్లను సీజ్ చేశారు. గంజాయి ఖిల్లాగా పేరుబడ్డ గూడూరు పట్టణంలోని అరుంధతిపాలెంలో విస్తృతంగా దాడులు నిర్వహించి, అక్కడ గంజాయిని పూర్తిగా నియంత్రించామని తెలిపారు. ఈ దాడులలో గూడూరు సెబ్ టీమ్ సీఐ ,పి విజయ్ కుమార్, ఎస్ ఐ , ఏ శేషమ్మ, హెచ్ ఎం కిరణ్ సింగ్ పి . రమేష్, వి.ఎన్ ప్రసాద్, ఎం . కృష్ణ, ఎస్ కె భాష,టీజి ఆనందబాబు, రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం: మంత్రి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మంత్రి రోజా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్యం ఇవ్వాలని జగనన్న ఆరోగ్య సురక్షను తీసుకువచ్చారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల , యువజన సర్వీసుల క్రీడా శాఖ మంత్రి ఆర్‌కె రోజా పేర్కొన్నారు. పుత్తూరు మండలం కృష్ణసముద్రంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇచ్చిన వాగ్దానాలు 99 శాతం నెరవేర్చామని, నాలుగేళ్లలో దాదాపు రెండు లక్షల యాభై మూడు వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు రూపంలో అందరి అకౌంట్లో వేశామని తెలిపారు. అందరూ ఆరోగ్యంగా వుండాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్షను ప్రవేశ పెట్టారన్నారు. దాని ప్రకారం ప్రతి మనిషికి టెస్ట్ చేస్తారని తెలిపారు. పేదలకు ఒక్క రోజుకు చికిత్స కోసం 250 రూపాయల చొప్పున ఐదు వేల రూపాయలు చెల్లిస్తు న్న ట్లు తెలిపా రు. పుత్తూరు రూరల్ మండ లం కృష్ణ సముద్రం సచివాలయంలో 816 మంది ని ఎంపిక చేయగా వారిలో దాదాపుగా 450 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీటితో పాటు కంటి వెలుగు పరీక్షలు నిర్వహించడంతో దాదాపు 56 మందికి కంటి అద్దాలు అందించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఎంపీపీ, మునివేల మ్మ, వైస్ ఎంపీపీలు, విమలమ్మ, మునస్వామి రెడ్డి, ఎంపీటీసీ లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు వైద్య ఆరోగ్య డాక్టర్లు, మండల, సచివాలయం కన్వీనర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు వెలకట్ట లేనివి



జెవివి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జె.వి.వి ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనములో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు పి.పురుషోత్తమ రావు యస్.చెంచునారాయణ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా వియస్ఆర్ స్కూల్ కరస్పాండెంట్ బాలకృష్ణమరాజు, చిల్లకూరు యంఇఓ రవూఫ్ పాల్గొన్నారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా సన్మాన పత్రం, జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో సంవత్సరాలుగా విద్యా బోధన చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి రిటైర్ అయిన తర్వాత కూడా జేవివి ద్వారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ, విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తున్న పురుషోత్తమ రావు, చెంచునారాయణ గురించి ఎంత చెప్పినా తక్కువేనని పేర్కొన్నారు. ఈ స న్మా నా ని కి నిజమైన అర్హులు వారేనని వారిని సన్మానించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. సన్మాన గ్రహీతలు ఇద్దరూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, గుర్రం విజయ్ బాబు, యుటియఫ్ నాయకులు సాయికిరణ్, సుధీర్, రవి, రిటైర్డ్ ఉద్యోగులు భాస్కర్, సుబ్రహ్మణ్యం, వెంకటయ్య, యన్‌జిఓ నాయకులు శ్రావణ్, శ్రీను, సుబ్రహ్మణ్యం, అక్కం రమణయ్య, రాధయ్య, ఉపాధ్యాయులు, ఉద్యోగులు సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దోమల నివారణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి -ఏర్పేడు : నివాస ప్రాంతాల మధ్య మురుగు నీరు నిల్వ లేకుండా చేయడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించవచ్చునని సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య తెలిపారు. మండల కేంద్రమైన ఏర్పేడు గ్రామపంచాయతీలో దోమల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జనావాసాల మధ్య మురుగు కాలువలలో మురికి నీరు నిల్వ లేకుండా చేయడం ద్వారా దోమలు ప్రబలకుండా చేయవచ్చునని దీంతోపాటు ఫాగింగ్ ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు శివయ్య తెలిపారు. మురికి నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని పారిశుద్ధ్య కార్మికులకు ఆయన సూచించారు. ఏర్పేడు గ్రామ పంచాయతీలోని అశోక్ నగర్, యాదవ వీధి, పల్లి వీధి, బజార్ వీధి, ఇతర ప్రదేశాలలో పారిశుద్ధ్య కార్మికులతో ఫాగింగ్ చేయిం చారు. చెత్త ఎక్కడబడితే అక్కడ వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందించడం ద్వారా గ్రామపంచాయతీని పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని దీనివల్ల దోమల వ్యాపించకుండా నివారించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యంపాల్గొన్నారు.

అవినీతి అనకొండ ఆనం నేదురుమల్లి: వైసిపి

ప్రజాశక్తి-వెంకటగిరి: అవినీతి అనకొండ ఆనం రామనారాయణ రెడ్డి అని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుపల్లి రామ్‌కుమార్ రెడ్డి ఆయన నివాసంలోని ఎంజాయ్ ఆర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. పేద ప్రజల కోసం నిర్మిస్తున్న జగనన్న లేఔట్లలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని దాదాపు 8 దశాబ్దాల చరిత్రను కలిగిన ఆనం కుటుంబం నీచమైన పనులు చేయడం చాలా బాధాకరమని అతని అవినీతి అక్రమాల చిట్టా వచ్చేవారం వెలుగులోకి వస్తుందన్నారు. వెంకటగిరి నుంచి పోటీ చేస్తానని ప్రగల్బాలు పలుకుతున్నారని దమ్ముంటే వెంకటగిరి నుంచి పోటీ చేసి గెలవాలని ఈసారి వెంకటగిరి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

అడుగులు వేస్తూ.. ఆత్మీయత పంచుతూ..!

- గడప గడపకు వెళ్లిన చెవిరెడ్డి లక్ష్మీ




ప్రజాశక్తి -తిరుచానూరు: చేసిన అభివృద్ధిని వివరిస్తూ చేయాల్సిన పనుల గురించి తెలుసుకునేందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ పాద యాత్రగా అడుగులు వేస్తూ గడప గడపకు వెళ్లి అక్కడి వారితో ఆత్మీయతను పంచుకున్నారు. తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీ పరిధిలో శుక్ర వారం గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపలో జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులను తెలియపరిచారు. అడగకుండానే అన్నీ ఇస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్ల సానుకూలత వ్యక్తం చేయగా వచ్చే ఎన్నికల్లో తమ బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించాలని విజ్ఞప్తి చేశా రు. గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీ పట్ల జనం ఆత్మీయతను ప్రదర్శిస్తూ హారతులతో స్వాగతం పలికారు.

రూ.10 కోట్లు తో సమగ్రాభివృద్ధి

సాయినగర్ పంచాయతీ పరిధిలో గత నాలుగున్నర ఏళ్లలో రూ.10కోట్లు మేరకు ఖర్చు చేసి ఎన్నో రకాల అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డికి దక్కుతుందని పంచాయతీ సర్పంచ్ డీవీ రమణ ప్రతి గడపలో వివరించారు. జగనన్న ప్రభుత్వం నుంచి రూ.12కోట్ల మేరకు సంక్షేమ పథకాలు కింద నిధులు లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు.

ప్రజా ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష:ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి -సత్యవేడు: ప్రజా ఆరోగ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు. శుక్రవారం సత్యవేడు పట్టణం ఒకటవ గ్రామ సచివాలయ పరిధిలోని బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్ పర్యవేక్షణలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి హాజర య్యారు. ఎమ్మెల్యే ఆదిమూలం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆదిమూలం క్యాంపులో ఏర్పాటు చేసిన వైద్య పరీక్షా కేంద్రాన్ని సందర్శించి బీపీ చెక్ చేయిం చుకున్నారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్యంపై క్యాంపు వైద్యులను అడిగి తెలుసు కున్నారు. 443 మంది వ్యాధిగ్ర స్తులకు వైద్య పరీక్షలు చేశారు. 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 12 మందికి అద్దాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాబిన్ సెల్వి,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,సర్పంచులు రవి రెడ్డి,శేఖర్, రూబెన్, వైసిపి నాయకులు గురుప్రసాద్, రాబర్ట్,పలని, పునీత్ కుమార్,శ్రీరాములు రెడ్డి,వంశి రెడ్డి,శ్రీధర్ రెడ్డి, ఢిల్లీబాబు యాదవ్ పాల్గొన్నారు.

పిఎంపి వైద్యులు అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : మారుతున్న వైద్య చికిత్సలపై గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిఎంపి వైద్యుల కు తెలియ చేసేందుకే నారాయణ హాస్పిటల్ అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని నారాయణ హస్పిటల్ సుపర్నిడెంట్ హరి ప్రసాద్ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలో జరిగిన క్రిటికల్ కేర్ చికిత్సల పై అవగాహన సదస్సు నిర్వహించారు. గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్లో నెల్లూరు నారాయణ హాస్పిటల్స్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పారామెడికల్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు సివిఆర్ ఏఐడీ శిక్షణ , క్రిటికల్ కేర్ చికిత్సలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ హాస్పిటల్స్ సూపరింటెం డెంట్ హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అనారోగ్యం వచ్చిన ముందు పిఎంటి వైద్యుల దగ్గరికి వస్తారని కాలానుగుణంగా మారుతున్న వైద్య చికిత్సలపై పిఎంపి వైద్యులు అవగాహన పెంపొందిం చుకునేందుకు సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నెల్లూరు నారాయణ హాస్పిటల్ లో అత్యాధిక వైద్య సదుపాయాలు, అందుబాటులో ఉన్నాయని, ఆరోగ్యశ్రీ పథకం కూడా ఉందని తెలిపారు . పి.ఎంపి వైద్యులకు సర్టిఫికెట్లు కోరారని మేనేజ్మెంట్ తో సంప్రదించి సర్టిఫికెట్లు అందించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు .ఈ సదస్సులో డాక్టర్లు చైతన్య ,గోపాలకృష్ణ , రోటరీ క్లబ్ వెస్ట్ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి ,వేణుగోపాల్, సాయి. (మురళి హాస్పిటల్),ఏజిఎం శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

చంద్రబాబు అరెస్టుకు వినూత్న నిరసన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చంద్రబాబు అక్రమ అరెస్టుకు ఖండిస్తూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో సంఘీభావ దీక్ష శుక్రవారం నిర్వ హించారు. పుత్తూరు మండలం రూరల్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్, మాజీ ఎంపీటీసీ ఆది మందడి, తడుకు, తొర్రూరు పంచాయతీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏ హరిచంద్ర ప్రసాద్, టిడిపి నాయకులు, టీఎన్ఎస్ ఎఫ్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఉద్యాన శాఖలో రాయితీ పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: రైతులకు వివిధ రకాల పంటలను సాగు చేసుకొనేందుకు ఉద్యాన శాఖ పలు రాయితీలు అందించి ప్రోత్సహిస్తోందని మండలం ఉద్యాన శాఖ అధికారి శివకుమారి తెలిపారు. ఆమె రైతులకు రాయితీలను వివరిస్తూ ఇందులో హెక్టారు కు మామిడి రూ.7,980, జామకు రూ.7,599, డ్రాగన్ ఫ్రూట్ రూ.30,000, పూల సాగుకు రూ.16,000, కమ్యూనిటీ ఫార్మ్ పాండ్ కు రూ.20 లక్షలు, సాధారణ ఫార్మ్ పాండుకు రూ.75,000, మల్చింగ్ కు రూ.16,000, ఫార్ హౌస్ కు రూ.2 లక్షలు రాయితీ అందిస్తోంది. అర్హత గల రైతులు వివరాల కోసం రైతు భరోసా కేంద్రంలో కాని, ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని ఉద్యాన శాఖ అధికారి శివకుమారి కోరారు.

గర్భిణులకు పోషక ఆహారం పంపిణీ

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేట గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కార్యాలయంలో సంపూర్ణ పోషణలో భాగంగా గర్భవతులకు పోషక ఆహార పదార్థాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాపానాయుడుపేట సర్పంచ్ మేకలత్తూరు లలిత కరుణాకర్ చేతుల మీదగా పోషకాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మహిళ పోలీస్ నాగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, గర్భవతులు పాల్గొన్నారు.

19 రోజుల్లోనే మెయిన్స్ పరీక్షలా..?

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీస్ శాఖలోని కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల నియామకానికి, ప్రిలిమ్స్ పరీక్ష తర్వాత కాలయాపన చేసి, ఆరునెలల తర్వాత దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి, ఇప్పుడు ఉన్నఫళంగా 19 రోజుల కాలవ్యవధిలో, మెయిన్స్ పరీక్ష అంటే అభ్యర్థులు ఎలా సన్నద్ధమవుతారని జనసేన జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగులు లక్షల్లో ఉన్నారని, నోటిఫికేషన్ల కోసం వేసి చూస్తూ విసిగి విసిగి వేసారి పోయారనిన ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ శాఖలో అయితే దాదాపు 20వేల ఖాళీలు ఉన్నాయని, నాలుగేళ్లగా ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు.

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రచారం

ప్రజాశక్తి -రేణిగుంట : దక్షిణ మధ్య రైల్వే కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ డెలిగేట్ ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ నాయకులను గెలిపించాలని సిఆర్ఎస్ మజ్దూర్ యూనియన్ సెక్రటరీ సురేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే కో-పరేటివ్ క్రెడిట్ సొసైటీ డెలిగేట్ ఎన్నికల ప్రచారంలో సురేందర్ రెడ్డి పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సౌత్ సెంట్రల్ రైల్వే కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ డెలిగేట్ ఎన్నికలలో మజ్దూర్ యూనియన్ గుంతకల్ రైల్వే డివిజన్ వ్యాప్తంగా 28 డెలిగేట్ స్థానాలకు నిలబెట్టామన్నారు. ఈ నెల 12వ తేదీ జరగనున్న ఎన్నికలకు సంబంధించి క్యారేజీ రిపేర్ షాప్ ఎన్నికల ప్రచారం నిర్వహించామన్నారు. సిఆర్ఎస్ షాపులలో కార్మికుల వద్దకు వెళ్లి తమకు ఓట్లు వేయాలని ప్రార్థిస్తూ కరపత్రాలు పంచిపెట్టామన్నారు. మజ్దూర్ యూనియన్ నిలబెట్టిన 28 మంది డెలిగేట్లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ డెలిగేట్స్ నరేంద్ర కుమార్ అరుణ్ రమేష్ సుధాకర్ రమణయ్య రామాంజనేయులు రెడ్డి రమణ సీనయ్య మధు మస్తాన్వలి యూనియన్ నాయకులు సురేందర్ రెడ్డి బాబు సదాశివరెడ్డి హెంద్రీ పాల్ ఉదయ్ రాయ్ ముని రాదయ్య చంద్రశేఖర్ మణి మారం చంద్రనాయక్, రేణిగుంట బ్రాంచ్ ఎల్ఆర్ఎస్ సెక్రటరీ బీ ఎమ్ బాష పాల్గొన్నారు.

కాన్వెంట్ స్కూలు పిల్లల వ్యాన్ బోల్తా

-ముగ్గురికి స్వల్ప గాయాలు - తప్పిన పెను ప్రమాదం



ప్రమాదానికి గురైన చిన్నారులు

ప్రజాశక్తి- దొరవారిసత్రం : తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండల కేంద్రంలో కాన్వెంట్ వ్యాన్ బోల్తా కొట్టిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. దొరవారిసత్రం లో గత 20 ఏళ్లుగా విద్యా వికాస్ అను పేరుతో కాన్వెంట్ నడుస్తోంది. పిల్లలను వ్యాన్లో సమీప గ్రామాల నుండితరలిస్తుంటారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఏకొల్లు గ్రామంలో నుండి పిల్లలను తీసుకొని కాన్వెంట్ కు బయలుదేరింది. దొరవారిసత్రం గ్రామంలోని గతుకుల రోడ్డుపై మలుపు వద్ద తిరుగుతుండగా అదుపుతప్పి నేషనల్ హైవే పక్కనే ఉన్న సర్వీస్ రోడ్డుపై పడిపోయింది. ఈ సంఘటన చూసిన పలువురు హుటాహుటిన అక్కడికి చేరుకొని బోల్తా పడిన వ్యాన్ ను చక్రాలపై నిలబెట్టారు. ఈ ప్రమాద సంఘటనలో జతిక్ (రెండవ తరగతి), రాహుల్ (యూకేజీ), గీతిక (రెండవ తరగతి) పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాద సంఘటనలో అక్కడ పరిస్థితిని చూసినవారు పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. గాయపడిన పిల్లలను హైవే మొబైల్ అంబులెన్స్ సిబ్బంది సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. ఈ సంఘటన తెలుసుకున్న పిల్లల తల్లిదండ్రులు ఒక్క పరుగున ప్రమాద స్థలానికి చేరుకుని వారి పిల్లలను హక్కున చేర్చుకొని ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని ఆరా తీశారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని వ్యాన్ ను, డ్రైవరును విచారణ నిమిత్తం స్టేషన్ కు తీసుకువెళ్లారు.

క్షతగాత్రుడు మహమ్మద్ రఫీని పరామర్శించిన నాని

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలోని బొప్పరాజు పల్లి గ్రామంలో గురువారం రాత్రి రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో తలకు తీవ్ర గాయమై, ప్రాణాపాయ స్థితిలో సిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అనుపల్లి గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ని శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పులివర్తి నాని పరామర్శించి దగ్గరుండి వైద్య పరీక్షలను చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎన్ చినబాబు. ఈతమాకుల ఉమాపతి నాయుడు, చేకూరి జనార్ధన్ చౌదరి, బండి విజయ్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు. స్థానిక పోలీసుల కథనం మేరకు..బొప్పరాజు పల్లి గ్రామంలో గురువారం సాయంత్రం సిద్ధిక్ తండ్రి ఎర్ర సాహెబ్ రఫీ పిల్లలను బెదిరించి కొట్టడంతో రఫీ సిద్ధిక్ ఇంటి వద్దకు వెళ్లి 'మీ నాన్న ఎందుకు మా పిల్లలను బెదిరించి కొట్టాడు?' అని అడగడంతో రాత్రి ఏడు గంటల సమయంలో సిద్దిక్, మహమ్మద్ రఫీ పై ఘర్షణ పడి కర్రతో తలపై కొట్టడంతో మహమ్మద్ రఫీ తలకు తీవ్ర గాయమైంది. దీంతో స్థానికులు చికిత్స నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్ ప్రైవేటు వాహనంలో తరలించారు. రఫీ కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఎస్ హెచ్ ఓ సుధాకర్ రెడ్డి తెలిపారు.